
# పుట్టిల్లు

రేణుకా రాణి






హైద్రాబాద్ రైల్వేస్టేషన్ ప్రయాణీకులతో కోలాహలంగా వుంది. పోర్టర్ల అరపులతో, తినుబండారాలు అమ్మేవాళ్ళ కేకలతో గజిబిజిగా వుంది.

"వీణా! ఎక్కువ రోజులు వుండవద్దు సుమా! రెండు మూడు రోజులు కాగానే వచ్చేసేయ్" వీణ కళ్ళలోకి చూస్తూ అన్నాడు మధు.

"మీరు మరీను. త్వరగా రాకపోతే అక్కడుంటానా? నాకు మాత్రం-మిమ్మల్ని విడిచి వెళ్ళాలంటే బాధగా లేదూ?"

"ఏమో! మీ అమ్మా వాళ్ళను చూడగానే ఈ దీనుణ్ణి మరిచిపోయి...." దీనంగా మొహం పెట్టాడు మధు.

ఫక్కున నవ్వింది వీణ. "ఏమీ మరచిపోను కాని అక్కడి పరిస్థితులనుబట్టి అంటే మా స్నేహితులు వస్తే ఒక రోజు ఎక్కువ వుంటాను. బంధువులు ఎవరైనా వస్తే ఇంకో రోజు, అలా వీలును బట్టి వెంటనే వచ్చేస్తానుగా" బుజ్జగింపుగా అంది.

"ఏమిటీ! ఫ్రెండ్స్ వస్తే ఒక రోజు బంధువులు వస్తే ఇంకొక రోజు .అంటే ఇంకా అయిదు రోజులకన్నమాట దేవి దర్శనం" నీరసంగా చూశాడు.

"మీరే అన్నారు కదండీ! రెండు, మూడు రోజుల్లో రెండు ప్లస్ మూడు...." చిలిపిగా నవ్వింది వీణ.

మధు చిరుకోపంగా ఆమె చెంప మీద సుతారంగా దెబ్బ వేశాడు.

"ఒక్కరోజు లేటయినా నేనే వస్తాను తెలుసా? ఉద్యోగం పోతే పోయింది" బెదిరించాడు.

ఇంతలో దడదడలాడుతూ రైలు రానే వచ్చింది.

మధు హడావుడిగా సూట్‌కేస్, బ్యాగు తీసుకుని పద్మవ్యూహంలో చిక్కుకున్న అభిమన్యుడిలా చేధించుకుని వెళ్ళి, ఎలాగైతేనేం కిటికీ దగ్గరే ఓ సీటు సంపాదించి వెనక్కి తిరిగి చూశాడు. లేడి పిల్లలా బెదురుతూ జనాన్ని తప్పించుకోలేక అవస్థపడుతూంది వీణ. చరాలున వెళ్ళి చేయందుకుని సహాయం చేశాడు. ఎలాగో కూచున్నాక వీణ బేలగా చూసింది.

"ఏమండీ! జాగ్రత్తండీ!.... అత్తయ్యని విసిగించకండి. వేళకు ఇంటికి రండి...."

"ఊఁ సరే .... నీవు జాగ్రత్తగా ప్రయాణం చేయి. నేను వద్దామంటే పాడు ఇన్‌స్పెక్షన్ ఒకటి ఏడిసింది" విసుగ్గా తిట్టుకున్నాడు.

"పోనీలెండి. అయ్యో రైలు కదులుతూంది" కంగారుగా అంది వీణ.

ఇద్దర్నీ తోసేసి, ఒక పళ్ళబుట్ట మీద కాలు పెట్టి హనుమంతుడిలా ఎగిరి ప్లాట్‌ఫారమ్ మీదికి గెంతాడు.

ఊపిరి బిగపట్టింది వీణ. అతను కిటికీ దగ్గర ప్రత్యక్షమయేసరికి "హమ్మయ్య" అని నిట్టూర్చింది.

రైలు క్రమంగా వేగం అందుకుంటూంది.

"వీణా! మరి వుండనా!" వీణ చేతిని అందుకుని సున్నితంగా వదిలాడు. భర్త కనిపించేదాకా వంగి, వంగి చూస్తూనే వుంది వీణ.

*

వీణ ఒక మధ్య తరగతి కుటుంబంలో ఇద్దరు అక్కలకి, ఇద్దరు అన్నలకి చెల్లిగా పుట్టింది. తండ్రి రామమూర్తి తెలుగు పండితుడు. వచ్చిన జీతంతో ఎలాగో సర్దుకుంటూ కాలం వెళ్ళబుస్తున్న సంసారం వారిది. ఇద్దరి కూతుళ్ల పెళ్ళి చేసేసరికి వున్న కాస్త పొలం, భార్య మెడలోని నగలూ మాయమయ్యాయి. తామెన్ని కష్టాలు పడ్డా కూతుళ్లు సుఖంగా వుండేచాలు అని సర్ది చెప్పుకున్నారు.

పెద్దన్నయ్య శంకరానికి క్రిందటి సంవత్సరమే పెళ్ళి అయింది. వీణ కాస్త చురుకు స్వభావం కలది కాబట్టి అక్కల్లాగా కాకుండా, పోట్లాడి, ఇంటర్ వరకు చదవగలిగింది. తండ్రి పెళ్ళి ప్రయత్నాలు చేస్తుంటే కన్నీళ్ళతో వేడుకుంది.

"వద్దు నాన్నా! నాకు పెళ్ళి వద్దు. ఉద్యోగం చేస్తాను"

"పిచ్చితల్లీ జీవితం సినిమా కాదమ్మా మనం అనుకున్నవన్నీ జరగటానికి. ఏది ఎలా జరగాలో వాడే వ్రాసిపెడతాడు." వీణ నిస్పృహ యంగా వూరుకుంది. ఫలితంగా మధుతో ఆమె పెళ్ళి జరిగిపోయింది. ఏరికోరి తనని కట్నం లేకుండా చేసుకున్న మధు అంటే వీణకి అభిమానం. అపరిమితమైన అనురాగం. వీణ అత్త సావిత్రి కూడా కోడలిని చాలా ప్రేమగా చూసు కుంటుంది. మధు వీణను సంప్రతించనిదే ఏ పనీ చేయడు. వాళ్ళ ఆదరణతో వీణ షట్టిల్లును కూడా మరిచిపోయింది.

వీణ తల్లి సీతమ్మ ఓసారి పండక్కి తీసుకెళ్తా నని వచ్చింది. అత్తారింట్లో కూతురికిస్తున్న ఆదరణకి, ఆప్యాయతకి ఎంతో సంతోషించింది. పండగకి పంపడానికి సావిత్రి ఒప్పుకోలేదు. కోడలు వచ్చాక ఇల్లు నిండుగా వుంది. "పండుగకి లీలని కూడా పిలిపిస్తున్నాను." అని తల్లి నిరాశగా వెళ్ళి పోయింది. పుట్టింటికి వెళ్ళనందుకు బాధవేసినా ఆడపడుచు, అత్త, భర్తల అనురాగంలో ఆ భాధ మరచిపోయింది. ఇన్నాళ్ళకి అన్నయ్య హరి పెళ్ళిచూపులనే వంకతో పుట్టింటికి ప్రయాణం కట్టింది. ఇనస్పెక్షన్ మూలంగా మధు రాలేక ఒంటరిగా వీణను పంపిస్తున్నాడు.

*

చెట్టూ, పుట్టలు, గుట్ట, టెలిగ్రాఫ్ స్తంభాలు, చెరువులూ ఒకటేమిటి అన్నీ దాటేసుకుని పోతూంది రైలు.

కిటికిలోంచి రైలుబొగ్గు కళ్ళలో పడకుండా జాగ్రత్తపడుతూ, బైటికి చూస్తూ ఆలోచిస్తూంది వీణ.

అమ్మా నాన్న తను వచ్చినందుకు ఎంత సంతో షిస్తారో, తనని అత్తారింటింకి పంపేముందు వారు పడిన బాధ కళ్ళముందు కదిలింది. "ఎలా వుంటావో తల్లీ! ముక్కు మొహం ఎరుగని మనుషుల మధ్య ఎలా మసలుకుంటావో" అని వాపోయారు.

ఇప్పుడు నాన్నకు చెప్పాలి. నాకు అత్తిల్లు స్వర్గమని, అత్త ఒక దేవతని నాన్నకి చెప్పాలి. మధు తననెంత అపురూపంగా చూసుకుంటాడో నాన్నకి తెలిస్తే ఆనందంతో పొంగిపోతాడు. కనీసం ఒక కూతురయినా సుఖపడుతున్నదని సంతోషిస్తాడు.

రకరకాలుగా వూహిస్తూ కూచున్న వీణ ఎదుటి సీటులో కూచున్న వ్యక్తులు ఏదో అరవటంతో అటు తిరిగింది.

అత్తకాబోలు, నీళ్లివ్వమని అడిగితే కోడలు ఓ చేత్తో పిల్లాడికి పాలు పడుతూ రెండో చేత్తో మరచెంబు ఇవ్వబోయి క్రింద పడేసింది.

"ఒళ్ళు దగ్గరుంచుకోనక్కర్లేదా? ఎందుకలా మిడిగుడ్లు వేసుకుని చూస్తావ్. చెంబు సొట్టపడిందో ఏమో...." జవజవలాడుతున్న శరీరంతో వంగి ఆ చెంబును అందుకుంది.

ఆ కోడలు మాత్రం ఏమీ అనకుండా అలాగే శిలలా కూచుంది. పిల్లవాడు ఆరున్నొక్కరాగం అందుకున్నాడు. ఆ పిల్లవాణ్ణి తల్లి వళ్లోంచి లాగి రెండు దెబ్బలువేసి "వెధవఖానా! వేలెడంత లేవు కాని, నీ పొట్ట మాత్రం బ్రహ్మరాక్షసుడి పొట్ట. వాడే అడుగుతాడో, ఇదే పని తప్పుతుందని కావాలనే ఇస్తుందో తెలియదుకాని నేను మాత్రం చచ్చిపోతున్నానండీ!" ప్రక్కనున్నావిడకి కంప్లైంట్ చేస్తున్న ధోరణిలో చెపుతూంది. "రోజూ ఇదేవరసమ్మా. పిల్లాడిని ఒళ్లో వేసుకుని కూచుం టుంది. ఏం చేస్తున్నావే అంటే పాలు పడుతున్నా నత్తయ్యా అంటుంది. ఇదేవరసతల్లీ" యాక్షన్ చేస్తున్నట్లు చేతులు తిప్పుతూ చెబుతూంది ఆవిడ.

పిల్లాడు పాలు, పాలు అని ఏడుస్తూ తల్లి కొంగు లాగుతున్నాడు. ఆమె కొడుకుని ఎత్తుకుని కిటికిలోంచి పిట్టలనీ, చెట్లనీ చూపిస్తూ బుజ్జగిస్తూంది. ఆమె మొహం చూస్తుంటే జాలి వేసింది వీణకి. చదువుకున్నదానిలాగే వుంది. మరీ అంత అమాయకు రాలైతే ఎట్లా? అత్త ఇన్ని చెబుతున్నా కనీసం కళ్ళెత్తయినా చూడటం లేదు. అత్తల్లో కూడా ఇలాంటి కరకుతనం గల వాళ్లుంటారా? తనకి ఇలాంటి అత్తే దొరికితే....ఇహ ఆలోచించలేక పోయింది వీణ. పాపం! ఆవిడకేదయినా సలహా ఇస్తే బావుణ్ణు. ఏం సలహా ఇవ్వాలి? ఆ రాకాసి అత్తముందు ఏ సలహాలు పనికి రావన్పించింది. ఆమె జీవితం అంతేనేమో—పాపం!" అని మళ్ళీ ఓసారి జాలిపడింది. అంతకంటే ఇంకేం చేయగలదు? ఎన్ని మహిళా దశాబ్దాలు వచ్చినా, వెట్టిచాకిరితో, సాధింపులతో కుమిలిపోయే అభాగినులు ఎంతమంది వున్నారో? వీళ్ళందరికీ స్వేచ్ఛా, స్వాతంత్ర్యం ఎన్నివందల సంవత్సరాలకి వస్తుంది? పుట్టింటికెళితే తనలా సంతోషంగా చెప్పుకోవాల్సిన విషయాలు ఏమీ వుండవుకదా. మళ్ళీ పుట్టిల్లు జ్ఞాపకం రాగానే మనసు ఇటు తిరిగింది.

రైలు ఏదో స్టేషనులో ఆగింది. అత్తాకోడళ్ళు లేచారు. ఆ యువతి పిల్లాణ్ణి చంకలో వేసుకుని, అదే చేత్తో మరచెంబు, ఇంకో చేత్తో ట్రంకుపెట్టె తీసుకుంది. అత్త బెడ్డింగు, బుట్టాపట్టుకున్నా ఇంకో బ్యాగ్ అక్కడే వుంది.

"దేభ్యం మొహం వేసుకు చూస్తావేమే. తగలడు" కసురుకుంది. అసహాయంగా చూసింది ఆమె. వీణ చటుక్కున లేచింది ఆమెకు సహాయం చేయాలని....కాని ఇంతలోనే ఎవరో యువకుడు–

"అన్ని సామాన్లతో ఎట్లా దిగుతారమ్మా!" అని-మందలిస్తూ, చనువుగా ఆమె చేతిలోని మర చెంబు, ట్రంకు తీసుకుని కిందికి దిగాడు. అందరూ అతన్ని మెచ్చుకోలుగా చూశారు. ఆ యువతి కళ్ళు కృతజ్ఞతతో మెరిశాయి. అత్త నిశ్చేష్ట అయినట్లు నిలుచుంది.

"దిగండి! రైలు కదులుతుంది." ఆమె చేతిలోని బెడ్డింగు లాగి ప్లాట్‌ఫారమ్ మీదికి విసి రేస్తూ హెచ్చరించాడు ఆ యువకుడు.

ఏమీ అనటానికి పాలుపోక, కృతజ్ఞతలు చెప్పే టైము లేక కోడలు దిగింది. స్థూలకాయాన్ని అదుపులో పెట్టుకుంటూ ఆవిడా దిగేసింది.

"వాడలా నిన్ను తాకుతూ అవన్నీ తీసుకుం టుంటే నోరు తెరుచుకుని చూస్తావేమే?" బుగ్గ మీద పొడుస్తూ ఇంకా ఏదో అంటూంది. ఇవన్నీ తనకేమీ పట్టింపు లేనట్లు రైలు కదిలింది. ఇంటికి పోయాక ఆ అమ్మాయిని ఎంత సాధిస్తుందో? ఆమె ఏ ఆశతో బ్రతుకుతూందో. పిల్లాడి మీది ప్రేమతో జీవితాన్ని ఈడ్చుకువస్తూంది కాబోలు.

నిజంగా ఆడదాని జీవితం ఎంత దిగజారిపోయింది! ఆ మాతృత్వమనే బంధమే లేకపోతే ఈ సంసార బాధలు భరించలేక ఆత్మహత్య చేసుకునేది కాబోలు. ఇలా ఎంతమంది బిడ్డలపై ఆశలతో, నమ్మకంతో మనసు చంపుకుని బ్రతుకుతున్నారో ఆవేదనగా అనుకుంది వీణ. ఇంతలో దూరాన కనిపిస్తున్న కనకదుర్గ గుడి చూసి ఆమె మనసు ఆనందంతో గంతులు వేసింది. వచ్చేసింది. ఇన్ని రోజుల తర్వాత తన పుట్టిల్లు చేరుకోబోతోంది అప్పుడే పెట్టెలోంచి దూకాలన్నంత కోరిక కలిగింది.

*

రిక్షాలోంచి దిగుతున్న కూతుర్ని చూసి ఆశ్చర్య పోయాడు రామ్మూర్తి.

"నాన్నా!" ఆనందంగా తండ్రి పాదాలకు నమస్కరించింది.

"తల్లీ! బావున్నావా!" అక్కున చేర్చుకున్నాడు చెమర్చిన కళ్లతో.

"అమ్మా!" వీణ కేకకి బైటికి వచ్చిన సీతమ్మ కూతురి తలను ఆప్యాయంగా నిమురుతూ "వచ్చావా తల్లీ! మీ అత్త పంపిస్తుందో లేదో అని అనుకుంటున్నాము. జానకీ! వదిన వచ్చింది కాళ్ళు కడుక్కోడానికి నీళ్ళు తీసుకురా!" కేకేసింది. జానకి వంటింట్లో నుండి ఇవతలికి వచ్చి "వదినా!" అంది సంతోషంగా. వదినని పరామర్శించి పెరట్లోకి కాళ్ళు కడుక్కోవడానికి వెళ్ళింది.

కబుర్లతో సమయం తొందరగా గడిచిపోయింది. రాత్రి భోజనాలు చేస్తుండగా—

"అక్కయ్యా వాళ్లు కూడా వస్తే బావుండు. అందరినీ చూసినట్లు వుండేది" కూర కలుపుకుంటూ అంది వీణ.


"పోయిన పండుగకేగా వచ్చిపోయారు. మళ్లీ ఇంత తొందరలో ఎలా వస్తారు? అప్పుడేమో మీ అత్త పంపించలేదాయె!" నిష్ఠూరంగా అంది సీతమ్మ.

"నాకూ రావాలనే వుందమ్మా! కాని అత్తయ్య వద్దంటే ఎలా రావాలి. చెప్పు!" సంజాయిషీగా అంది వీణ.

"అవునవును! పెళ్లయి కొద్ది నెలలు అయిందో లేదో కాని, అప్పుడే అత్తగార్కి సపోర్టు." దెప్పి పొడిచాడు శంకరం.

"నీ భార్యా వుంది చూడు. పెళ్లయి రెండే

# సీమా జెర్వాయ్



జులై 29వ తేదీ, బెంగళూరు సమీపంలో వున్న జహూర్ ఏర్‌పోర్ట్ నుండి, 8 గం॥ 25 ని॥ శిక్షణతో, 'పుష్పక్' విమానంలో 'సోలో' (విమానాన్ని ఒంటరిగా నడపటం) చేయగలిగిన ఘనత కుమారి సీమా జెర్వాయ్‌కి లభించింది. ఇంత తక్కువ సమయంలో, 'సోలో' చేయగలిగిన వనిత కర్ణాటకలో ఈమె ఒక్కరే కావటం విశేషం.

బెంగుళూరు, మౌంట్ కార్మల్ కాలేజిలో, బియ్యెస్సీ రెండో సం॥ చదువుతున్న సీమ తండ్రి శ్రీ అజిత్ జెర్వాయ్ హెచ్. ఎ. ఎల్ బెంగుళూరు విభాగంలో, సీనియర్ కమర్షియల్ ఆఫీసర్‌గా వుంటున్నారు. ఈయన ఉత్తరప్రదేశ్‌లో మొట్టమొదటి ఎన్. సి. సి. జాబ్‌లో కాడెట్‌గా వుండి, పైలట్‌గా కూడా శిక్షణ పొందారు. వీరి ప్రోత్సాహం వల్లనే, సీమ, 1977 సం॥లో ఎన్. సి. సి లో చేరి, ప్రస్తుతం అండర్ ఆఫీసర్‌గా వుంటున్నది.

యూనిట్ 1 కర్ణాటక ఏర్‌స్క్వాడ్రన్ వారి స్కాలర్‌షిప్ వల్ల సీమకి 60 గంటల పాటు ఉచితంగా విమానయానం చేసే అవకాశం లభించింది. ఈమె జహూర్ ఫ్లైయింగ్ స్కూల్‌లో చేరి, కాప్టెన్ ఎస్. ఎమ్. పాటిల్ పర్యవేక్షణలో గ్లైడింగ్, విమానయానం నేర్చుకున్నది.



జూన్, 1978లో అఖిల భారత స్థాయిలో, ఎన్. సి. సి. ప్రథమ చికిత్స, నర్సింగ్ విభాగంలో మొదటి బహుమతిగా సువర్ణపతకాన్ని గెల్చుకుంది సీమ. తిరిగి అదే బహుమతిని, ఆమె 1980, జనవరి ఢిల్లీ రిపబ్లిక్ డే ఉత్సవాలలో రెండోసారి కూడా, గెల్చుకోగలగటం మరో విశేషం. ఈ సందర్భంగా ఈమెకి కర్ణాటక ప్రభుత్వం రు. 2,000 యిచ్చి గౌరవించింది.

1961 ఆగస్టు 9వ తేదీన ఉత్తరప్రదేశ్‌లో పుట్టిన ఈ అమ్మాయి, తండ్రి ఉద్యోగరీత్యా, చాలా రాష్ట్రాలలో నివసించటం జరిగింది. అందుకే, ఆమె "నేను ప్రత్యేకించి ఒక రాష్ట్రానికి చెందినదాన్నని చెప్పలేను" అన్నది.

"ఎన్. సి. సి లో విజ్ఞానానికి, వినోదానికి సమాన ప్రాముఖ్యత వున్నది" అంటున్న సీమకు భరతనాట్యం, ఉత్తరప్రదేశ్ జానపద నృత్యాలు, హార్మోనియం వాయించటం వచ్చును. ఎన్. సి. సి కాంపు వినోద కార్యక్రమాల్లో కూడా ఈమె చాలా బహుమతులు సంపాదించింది.

తీరిక వేళల్లో పుస్తకాలు చదవటం, తోట పనీ చేసే సీమకి టేబుల్ టెన్నిస్, టెన్నికాయిట్ ఆటల్లో కూడా ప్రవేశం వున్నది.

"భవిష్యత్తులో ఏం చేయాలని అనుకుంటున్నారు?" అన్న ప్రశ్నకి, "కమర్షియల్ పైలట్ అవాలని వున్నది" అంటున్న ఈమె, పరిస్థితులు అందుకు అనుకూలించని పక్షంలో, 'జర్నలిజం' కోర్స్ చదవాలని అనుకుంటున్నది.

—'వింధ్యవాసిని'

ళ్లయినా, ఇప్పటికీ పుట్టింటికిపోతే పున్నమి, అమాస వెళ్ళినాక వస్తుంది.'' వ్యంగ్యంగా కోడలిని ఎత్తి పొడిచింది సీతమ్మ.

జానకి మొహం ముడుచుకుపోయింది.

సంభాషణ భార్య పైకి మళ్ళేసరికి ఇంకేమీ అనకుండా గబగబ లేచి వెళ్ళిపోయేడు శంకరం.

వీణకు ఆదోలా అన్పించింది. ఆహ్లాదకరమైన వాతావరణం అలా మారటం ఆమెకు నచ్చలేదు.

"శంకరం! వీణ వచ్చిందటగా. ఫోంచేస్తుందా!'' పక్కింటి కమలమ్మ మాట విని వంటింట్లో నుండి బైటికి వచ్చింది వీణ.

సాధారణంగా ఆడవాళ్లు రాత్రి భోజనాలయాక తీరుబడిగా లోకాభిరామాయణం వేసుకుంటారు. వెన్నెట్లో చాప వేసుకుని అలా మాట్లాడుకుంటుంటే వీణకు ఎంతో సరదా.

"ఏం అత్తా! బాగున్నావా?'' చాప వేస్తూ పలకరించింది.

"నాకేంగాని, అదేమిటే వీణా! అంత చిక్కిపోయావేం? మీ అత్తింట్లో బాగా కష్టంగా వున్నదా?'' సానుభూతిగా అడుగుతూ కూచుంది.

తమలపాకు బుగ్గన వేసుకుని, ఇంకో పొరుగు ఇంటి రాధమ్మ వస్తూ—

"నీకు తెలియదా! వదినా! వీణ వాళ్లింట్లో ఇంటెడు పని ఇదొక్కతే చేసుకుపోతుందట. వాళ్ళత్త ఇటున్న చెంబు అటుపెట్టదట. ఇక్కడైతే ఇద్దరక్కలు, అమ్మ మధ్య రాణీలా పెరిగింది. అలవాటులేని పనులు చేస్తుంటే చిక్కిపోదూమరి."

"పెళ్ళి చేస్తాం కాని వాళ్ళకు ఇటువంటి కష్టాలు వస్తాయని అనుకుంటామా? మా శాంతనే చూడరాదూ గొడ్డు చాకిరీ చేసినా వాళ్ళత్త ఆడపడుచులు దెప్పుతూనే వుంటారట. దాన్ని చూస్తుంటే కడుపు తరుక్కుపోతుందనుకో!'' కమలమ్మ అందుకుంది.

జానకి గడప అవతలికి కూచుని వీళ్ళ మాటలు వింటూంది.

"నేను మా అత్తింట్లో ఒక్కత్తినే పని చేస్తానని ఎవరు చెప్పారు రాధమ్మ పిన్నీ!'' ఆశ్చర్యంగా ప్రశ్నించింది వీణ.

"ఇంకెవరు చెపుతారమ్మా! సీతమ్మవదినే చెప్పింది. నీవు ఉత్తరాల్లో వ్రాసే కష్టాలన్నీ చెప్పిందిలే! పిచ్చితల్లీ! మాకు తెలిసిందని బాధ పడుతున్నావా? ఏదో మనం మనం పాపమనుకుంటాం ఇంకెవరైనా అంటారా?'' రాధమ్మ మాటలకి వీణ ఇంకా విస్తుపోయింది. తల్లివైపు చటుక్కున తిరిగి—

"ఏమిటే అమ్మా! నేను ఉత్తరాల్లో వ్రాయట మేమిటీ?'' సీతమ్మ కళ్ళతోనే మాట్లాడ వద్దన్నట్టుగా సైగచేసింది. ఏమీ అర్థం కాక అయోమయంగా చూసింది వీణ.

"పాపం! వీణకి ఎంతయినా కష్టమే! దాని వయసెంత? అదెంత? అంతమందికి చాకిరీ చేయాలంటే దానికేం చాతనవును. ఆ మొగుడన్నా ప్రేమగా చూసుకుంటాడా?''

"ఏం చూసుకోవడం రాధమ్మా! అందరూ నా కొడుకుల్లాగే వుంటారా? తల్లి చెప్పిన మాట వేదవాక్యం అల్లుడికి. సినిమాకి వెళ్లినా ఆమె అనుమతితోనే పోవాలిట.'' సీతమ్మ చెపుతూంది. వీణకి తలంతా గిర్రున తిరిగింది.

"అమ్మా! ఏమిటే? ఏమిటి నువ్వు మాట్లాడేది?'' చిన్నగా అరచినంత పని చేసింది వీణ.

శ్రోతలు, వక్త వీణ వైపు తిరిగారు.

"రాధమ్మ పిన్నీ! కమలమ్మ అత్తయ్యా! మీరు అనేదేమిటో నాకు తెలియటం లేదు కాని, నేను మాత్రం అక్కడ ఎంతో సుఖంగా వున్నాను. మా అత్తయ్య నన్నసలు వంట దగ్గరకే రానివ్వదు. పై పనులకి పని మనిషి వుంది. అసలు మీరిప్పుడు అనుకునేవన్నీ అబద్దాలు. పనీపాట లేకుండా ఇల్లిల్లూ తిరిగి ఇవేనా మీరు మాట్లాడుకునే విషయాలు?'' వాడిగా అంది వీణ.

"ఏమో తల్లీ! మాకేం తెల్సు! మీ ఇంటికి మేము రానూలేదు, మేము చూడనూ లేదు, మీ అమ్మేగా చెప్పింది. అయ్యో సంబడం. అయ్యో పాపమంటే ఆర్నెల్ల దోషమంట మధ్య మాకెందుకు. రా వదినా!'' విసురుగా లేచిపోయేరు.

"ఏమిటిది అమ్మా! వాళ్ళందరికీ అలా నువ్వు చెప్పావా? ఉత్తరాల్లో నేను కష్టపడుతున్నట్టు వ్రాశానా? ఎందుకమ్మా అలా కల్పించావ్. కూతురు సుఖంగా వుంటూందని చెప్పుకుంటే చిన్నతనమా?'' తల్లి మీద విరుచుకుపడింది.

అప్పటిదాకా స్థాణువైన సీతమ్మ "వీణా! ఊరుకో! ఇటురా!" అంటూ గదిలోకి లాక్కెళ్లింది. "వీణా! నీకసలు బుద్ధిలేదే! మీ అత్త మంచిగా చూసుకుంటుంది. సుఖంగా వుంటున్నావంటే నాకు సంతోషం కాదా! కాని అక్కడి సంగతులు చెపుతుంటే మీ వదిన చూశావా! ఎలా చెవులు రిక్కించుకుని వింటోందో! ఇహ అది రేపు నా మాట వింటుందా! మీరే చేయండత్తయ్యా అంటూ గరిటె చేతికిస్తుంది. ఏ సంగతులన్నీ విని అయ్యో! నాకా సుఖం లేకపోయిందే అని బాధపడి, మీ అన్నయ్యను సాధించదూ! మీకంటే డబ్బు, హోదావుంది. షికార్లకి, సినిమాలకి పోతారు, కాని ఇక్కడ అట్లా సాగుతుందా! అది ఇహ ఈ వేషాలన్నీ మరిగిందంటే....'' వీణ అవాక్కయింది.

"జానకీ! పడకలేశావా, వదినకి పెరటిదగ్గర మల్లెపాదు దగ్గర వేయి.'' బైటికి నడిచింది సీతమ్మ.

వీణ తల దిమ్మెక్కిపోయింది. అమ్మ! తమను చిన్నప్పటినుండి, ఎంతో ప్రేమగా, ఎన్నో కష్టాలుపడి పెంచిన అమ్మ! ఆ అమ్మ మనసు ఇంత స్వార్థపూరితమా — ఎలా? ఎలా ఇలా తయారయింది? అమ్మంటే దేవతని, ప్రేమ మూర్తని, చదువు లేకపోయినా సంస్కారవంతులని ఆమె కడుపున పుట్టిన తామెంతో అదృష్టవంతులమనీ మురిసిపోయిన అమ్మ....ఓహ్.... అటువంటి అమ్మ...అబ్బా...తను అత్తింటి కెళుతూ వుంటే భోరుమని ఏడ్చిన అమ్మ....తను సుఖంగా వుంటుందని తెలిసి మురిసిపోతుందనుకున్న అమ్మ నా కూతురు అదృష్టవంతురాలని నల్గురితో చెపుతున్నదనుకుంది....కాని, ఆఖరికి ఇక్కడ తేలిందేమిటి?....వీణ కళ్ళనుండి ధారగా నీళ్ళు కారుతున్నాయి.

మంచం మీద పడుకున్నదన్న మాటే కాని కంటికి కునుకురాలేదు. రామ్మూర్తి కొరకు ఎదురు చూస్తూ సీతమ్మ ఓ స్తంభానికి ఆనుకుని కూచుంది. వ్యంగ్యమైన నవ్వు వీణ పెదవుల మీద మెరిసింది.

ఇంటెడు చాకిరీ వదిన చేత చేయించుకుంటూ, ఆ చాకిరీకే జీవితాన్ని అంకితం చేసుకోవాలని అమ్మ పన్నిన [illegible]ది. నా కూతురు అత్తింట్లో అంత కష్టపడుతుంటే, ఎవరింటి నుండో వచ్చిన నువు ఈ మాత్రమైనా సుఖంగా వున్నావు అని స్ఫురించే ప్రవర్తనతో, ధీమాగా అత్తగారి దర్పంతో కూచుంది.

ఏ అమ్మనయితే ప్రేమమయి అని భావిస్తూ వచ్చిందో ఆ అమ్మ అకస్మాత్తుగా ఈ అవతారం దాల్చడం వీణ భరించలేకపోయింది. దెబ్బతిన్న పావురంలా విలవిలలాడింది ఆమె మనసు.

*

రామ్మూర్తి హాల్లో కూచుని పేపరు చూస్తున్నాడు. వీణ చిన్నన్న-అద్దంలో చూసుకుంటూ క్రాపు సరిచేసుకుంటున్నాడు. ఇంతలో చెప్పుల శబ్దమవటంతో ఇద్దరూ తలెత్తి చూశారు. చేతిలో సూట్‌కేసుతో వీణ. ఆశ్చర్యంగా బైటికి వచ్చిన సీతమ్మ-"ఎక్కడికే ప్రయాణం?" అడిగింది.

"ఎక్కడి కంటావేమిటమ్మా! మా ఇంటికి. నన్ను నన్నుగా చూసే మా అత్తింటికి. కూతురు సౌఖ్యాన్ని ధైర్యంగా చెప్పుకోలేక వున్న వాస్తవానికి-అనూహ్యమైన రంగులు దిద్ది, మనసులను మనుషులను, వంచించుకుంటున్న వాళ్ళని చూడటానికి రాలేదమ్మా నేను. ఆప్యాయంగా అరమరికలు లేకుండా కష్టసుఖాలను విని, ఆదరించే పుట్టింటికని వచ్చాను. నేను కోరుకున్నది ఈ ఇంటిలో లోపించింది.

అమ్మా! తల్లి అత్తగా మారగానే, ఆమెలోని మృదుత్వం, కరుణా కూడా మారిపోయి దాని స్థానే కరకుదనం, క్రోధం వస్తాయని అందరూ అంటుంటే నమ్మలేదు నేను. కాని అమ్మా! నీలో మాతృమూర్తిని, ప్రేమతత్వాన్ని చూసిన నేను ఈ మార్పుకి తట్టుకోలేకపోతున్నాను. పుట్టింటికి వచ్చానా లేక అమ్మ రూపులోనున్న ఇంకెవరి ఇంటికైనా వచ్చానా అని అనుమానంగా వుంది.

నేను ఇలా వెళుతున్నందుకు చాలా బాధనిపిస్తుంది-నవమాసాలు మోసి, కని, పెంచిన తల్లిని విమర్శించాల్సి వస్తున్నందుకు. నాకు నేనే రంపపుకోత అనుభవిస్తున్నాను. కాని సాటిస్త్రీగా వదిన పడుతున్న బాధ చూడలేక, దానికి పరిష్కారం చూపించాలనేదే నా కోరిక." ఆయాసంగా ఆగింది వీణ.

రామ్మూర్తి, హరి, జానకిలు నిశ్చేష్టులై వుండిపోయారు. "అమ్మా వీణా!" రామ్మూర్తి ఏదో అనబోయాడు. ఆగమన్నట్టు చేత్తో వారించి తల్లివైపుకు తిరిగింది వీణ.

"అమ్మా! రాత్రి, వదిన పుట్టింటికెళ్ళి నెలలు నెలలు వుంటుందని అన్నావు జ్ఞాపకముందా! ఎందుకని అలా వుంటుందని, ఎప్పుడైనా ఆలోచించావా? ఎందుకో నేను చెప్పనా" ఆగి ఓసారి విప్పారిన నేత్రాలతో చూస్తున్న జానకిని సాభిప్రాయంగా చూస్తూ తిరిగింది. "అత్తిల్లు జ్ఞాపకం రాగానే, చాకిరీ చేయించుకునే అత్త, తనదంటూ వ్యక్తిత్వంలేని జీవితం, కళ్ళముందు తిరిగివున్న కాసేపయినా పుట్టింట్లో సుఖంగా వుండాలని.

భర్తను విడిచి ఏ స్త్రీ ఎక్కువరోజులు వుండాలని కోరుకోదమ్మా. కాని ఇక్కడి వాతావరణం, పరిస్థితులు గుర్తుకు వచ్చి ఆమెలో పొంగే ప్రేమాభిమానాలకు అడ్డు కట్టివేస్తాయి. అదేనమ్మా! వదిన తొందరగా పుట్టింటినుంచి రాకపోవడానికి కారణం.

నాకు భగవంతుని దయవలన ఆ బాధ లేదు. నా సంతోషాన్ని పంచుకుందామని ఇక్కడికి వచ్చాను. నేను వూహించిన, నాకు తెలిసిన మనుషులు మారిపోయేరు. ఇక్కడి ఇరుగు పొరుగువారి సానుభూతి పొందాలని నేను రాలేదు." వీణ మొహంలో పట్టుదల, తల్లిని అలా అంటున్నందుకు బాధ ప్రతిఫలిస్తున్నాయి. "వదినలో మమ్మల్ని చూసుకున్న రోజున మళ్ళీ ఈ ఇంటికి వస్తాను" నిబ్బరంగా అంది.

"అమ్మా! వీణా! ఎందుకే అంతలేసి మాటలంటావు. నీకు సుఖంగా వుందికదా అని అంత ధీమాగా వెళతానంటున్నావు. అదే రాచి రంపాన పెట్టే అత్తే నీకుంటే...."


"సీతా!" మందలింపుగా వారించాడు రామ్మూర్తి. "పర్వాలేదు నాన్నా! అమ్మ అన్నదాంట్లో నిజం లేకపోలేదు." రోషంగా తల ఎత్తింది వీణ. "అమ్మా! అప్పుడేమవుతుందో తెలుసా?' నువ్వు ఇప్పుడు నలుగురి సానుభూతికోసం నటిస్తున్న నటన నిజమవుతుంది!" విసురుగా బైటికి నడిచి, పోతున్న రిక్షాని ఆపి ఎక్కేసింది వీణ.

హరి వెనకే వెళ్ళబోయేడు.

రామ్మూర్తి కళ్ళతోనే వారించాడు.

*

స్టేషనులో కూచున్న వీణ మనసంతా అల్లకల్లోలంగా వుంది. మెదడంతా మొద్దుబారినట్టు శూన్యంగా తయారయింది. నాకేనా ఇటువంటి సమస్య ఎదురైంది. లేక ఎవరికైనా అంతేనా? నేను కూడా రేపు అత్తగా మారితే అలాగే మారిపోతానా! ఏ ఇబ్బందులు లేకపోవటం వల్లనా లేక కొత్తకోడలని అలా చూసుకుంటూందా? ముందు ముందు మధు కూడా మారుతాడా? 'మరుక్షణమే ఉలిక్కిపడి "ఛఛ! ఎంత సంస్కార హీనంగా ఆలోచిస్తున్నాను. దేవతలాంటి అత్తయ్యని, ప్రేమమూర్తి మధుని అనుమానిస్తున్నాను నా పూర్వజన్మ సుకృతం వల్ల ఆ ఇంటి కోడలినయ్యాను" అనుకున్నది-వీణ తృప్తిగా. □



జకార్తా (ఇండోనీషియా)లో ఒక యువతి ఒకరికి తెలియకుండా మరొకరిని వివాహం చేసుకుని ఇద్దరితోనూ హాయిగా సంవత్సరం పాటు సంసారం చేసింది. చివరికి ఈమధ్య ఆమె బండారం కాస్తా బయటపడింది. ఇరవై ఏళ్ళ ఆ వనిత మొదట ఒక క్రైస్తవుడిని వివాహం చేసుకున్నది. ఆ వివాహానికి ఆమె తల్లిదండ్రులు తీవ్రంగా అభ్యంతరం చెప్పారు. దాంతో వారి ఇష్టప్రకారమే ఒక ముస్లిం యువకుడిని వివాహం చేసుకుంది. క్రైస్తవ యువకుడు ఆమె తన తల్లిదండ్రుల వద్దనే వుంటున్నదనే వారిని ఒప్పించి తన వద్దకు వస్తుందని అనుకున్నాడు. ఆమె మాత్రం ఇద్దరు భర్తలలోను ఏ ఒక్కరికీ అనుమానం రాకుండా సమర్థవంతంగా తన సమయాన్ని ఇద్దరికీ కేటాయించింది. అందువల్ల ఆమె ఇద్దరు భర్తలకీ కూడా తమ ఇద్దరికీ ఒక భార్య వున్నదన్న విషయం తెలియడానికి ఆవకాశం పోయింది. చివరికి ఆమె ద్వంద్వ జీవితం ఎప్పుడు బయటపడిందంటే - ఆమె ఈ మధ్య ఒక మగపిల్లవాడిని కన్నది. ఆ అబ్బాయి తన కుమారుడంటే తన కుమారుడని ఆ భర్తలిద్దరూ పోట్లాడుకోవడంతో ఆమె రహస్యం కాస్తా బయట పడింది!